


సూర్య





గ్రేటర్ హైదరాబాద్



మంగళవారం 23 జూలై 2013 - పేజీలు 16


## బొమ్మలాటల కథావస్తువుగా డాక్యుమెంటరీ

అంబర్‌పేట : మేజర్‌న్యూస్: భారతదేశంలోని అతిపురాతనమైన జానపద కళ (పప్పెట్) బొమ్మలాట కనుమరుగవుతున్న నేపథ్యంలో ప్రస్తుత ఆధునిక సమాజంలో ప్రజలకు చేరువ చేయడానికి విదేశీవనిత విక్కిహార్ట్ (ఇంగ్లాండ్) వినూత్న రీతిలో డాక్యుమెంటరీ రూపొందిస్తున్నట్లు తెలిపారు. సోమవారం హైదర్‌గూడలోని ఎన్‌ఎస్‌ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ మ్యాజిక్ ఇన్ అవర్ హ్యాండ్స్ శీర్షికన బొమ్మలాటను తెర కెక్కిస్తున్న తాను దేశంలో రకరకాల పప్పెట్రీ షోలను కథావస్తువుగా తీసుకున్నట్లు తెలిపారు. ఇప్పటికే మాస్టర్ ఆఫ్ పప్పెట్స్ పేరుతో సాంప్రదాయ బద్ధంగా వస్తున్న మయన్మార్ (బర్మా) బొమ్మలాటను డాక్యుమెంటరీగా రూపొందించినట్లు తెలిపారు. ఈ బొమ్మలాట డాక్యుమెంటరీని 2012లో అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్ అవార్డు లభించిందన్నారు. మహిళలు, పిల్ల ల్లో సామాజిక అవగాహన అర్థవంతంగా కల్పిస్తుండడం డాక్యుమెంటరీకి ఊపిరిగా నిలిచిందన్నారు. బొమ్మలాట ఓ శక్తివంతమైన ప్రచార సాధనం ఇందులో నిగూఢమైన సందేశం ఉంటుందని తెలిపారు. వివిధ అంశాలను జోడిస్తూ సందేశాత్మకంగా దాదాపు గంట సమయం నిడివితో ఈ సంవత్సరంలోపు డాక్యుమెంటరీని పూర్తి చేయనున్నట్లు ఆమె తెలిపారు. స్ఫూర్తి థియేటర్ ఫర్ ఎడ్యుకేషన్ పప్పెట్రీని ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ అధ్యక్షురాలు పద్మిని రంగరాజన్ మాట్లాడుతూ కనుమరుగవుతున్న పప్పెట్రీని వెలుగులోకి తీసుకురావడానికి తమ సంస్థ కృషి చేస్తుందని తెలిపారు. ఇందులో భాగంగా విక్కిహార్ట్‌కు చేయూతనిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సైమన్ టెంపుల్ పాల్గొన్నారు.

**Surya Newspaper- 23-7-2013 page-16**
**'Documentary on Bommalatta-Kathavastu' (Documentary on Puppetry)— Amberpet Major News**

Indigenous folk art form of India- Bommalatta-Puppetry is disappearing from the main stream'. In order to make it realize to the Indian Population and the world, Ms Vicky Hart Foreigner Lady from England said her documentary film is all about this art form. During the press meet at NSS Hyderaguda, she said her film 'Magic In Our Hands' on Puppetry is going to be premiered shortly in which she has focused on different issues and styles of Puppetry. By now she has already made a documentary film called 'Master of puppets' that talks about traditional Puppet art of Myanmar (Burma). Her film received International Film Award in 2012. The documentary is about the spirit of Women who are able to bring the awareness among children on social issues. She said 'Puppetry is a powerful tool which incorporates teaching of values and messages'. Her present film of one hour duration which is going to be completed by end of this year incorporates the application of puppetry in addressing various issues of modern days. Sphoorthi Theatre for Educational Puppetry, Art and Craft-Director Padmini Rangarajan said that her theatre is working towards the revival of Puppet art and also extending aid to Vicky hart for her film. Simon Temple also participated in the meet.